పేరేమిపెట్టను?

పానుగంటి విజయరాఘవరావుగారు

క్రిందటిసహాయనిరాకరణపు దినాలలో పదేండ్లపిల్ల కళ. మెఱపుతీగలాగు దేహకాంతి - గుండ్రని ముఖము - చేరడేసికన్నులు - మందహాసముతో బయలుపడే చెక్కిళ్లమీద చిరుగుంటలు: ఇవి కళ చేయించుకొననిఆభరణాలు. జబ్బలదాక చేతులున్న జపానుక్రేపు ఆఫారం - సింగపూర్ చీటీపరికిణీ - మెడలో ఆర్ అండ్ సన్స్ హారము - చేతులకు ఆయిన్ క్రీముగాజులు: ఇవి కళ చేయించుకొనిన ఆభరణాలు. అప్పటికి హైస్కూలులో రెండవఫారముచదివెడిది. కళ కాపురమున్న ఇంట్లో మనోహరం, రాజశేఖరం అను ఇరువురు పిల్లలుకూడా కాపురముండువారు. కళ ఈపిల్లలతో కలిసి ఆడుకొనుచుండెడిది. వారునివసించుపట్టణము, సముద్రతీరము కనుక ముప్పురును సాయంకాలములందు సముద్రతీరమున కాలముగడుపుచుండువారు. ఇసుకపై చిత్రింపబడిన తమపాదచిహ్నములు, సముద్రతరంగములలో కరిగిపోవుచుండుటచూచి, వారు. నిట్టూర్పులు విగిడించువారు. కాలసర్పమువలె పైకిలేచి, విరిగిక్రిందపడు, అలలగర్వముచూచి నవ్వుకొనువారు. కెరటముల దెబ్బలకు జంకక, అచలమైయున్న కొండనుచూచి మెచ్చుకొనువారు.

*　　*　　*　　*　　*

మనోహరం నాజూకుగానుండువాడు. దేశభక్తిపూరితుడు. స్వదేశీపంచ, మోచేతులకుపైకిమడచిన స్వదేశీలాల్చీ, కడిపాపట్టుక్రాపింగు, బంగారుగొలుసుచేతిగడియారము కలిపిన మనోహరంబొమ్మ తయారగును. కన్నులు చిన్నవైనా భావపూరితాలు. కాబట్టి చక్కనివే. ఏలాగునవైన మనోహరంలో కళా సౌందర్యము ఉండెడిది. రాజశేఖరం కొంచెంస్థూలకాయుడు. అయినను మన్మథుని అపరావతారము. పుటముపెట్టినబంగారు మతనిదేహచ్ఛాయ. గ్లాస్గోమల్లుపంచ, సిల్కుషర్టు, సన్‌ప్రూఫ్ కోటు, రిమ్‌లెస్ కంటిజోడు రాజశేఖరానిని సదా ఆశ్రయించియుండెడివి. వీరిరువురమైత్రి మిగులప్రశంసనీయమైనది. ఊరివారికికూడా వీరిమైత్రి హృదయమునకెక్కెను.

కళకు రాజశేఖరమనినప్రీతి- ఆనందము. మనోహరమనిన జాలి- దయ. రాజశేఖరమును చూచుసరికి కళకు లోన సముద్రతరంగమువలె నేదియో పైకుబికెడిది. మనోహరమును చూచుసరికి బెంగ లోన ప్రవేశించెడిది.

'ఈమెను పెండ్లాడనిజన్మమేల' అని రాజశేఖరునియూహ. "ఈమె ప్రేమించువస్తువులో నే నొక యణువునైయున్న చాలు"నని మనోహరుని ఆశయము. "నన్నేల పెండ్లాడ"దని రాజశేఖరునిధైర్యము. "ఏమో! అట్టి భాగ్యమునావంటివానికి కలుగునా?"యని మనోహరునిదైన్యము. "పెండ్లాడననినయెడల రాక్షసవివాహము కావింతు"నని రాజశేఖరునినిశ్చితార్థము. "నన్ను పెండ్లాడుమని యామెనుబలవంతము చేయుటకు నాకేమియధికారమున్న"దని మనోహరుని నైరాశ్యము.

కళమాత్రము రాజశేఖరునిపై మనస్సులగ్నముచేసెను. కాని అప్పటప్పట మనోహరునిమూర్తి యామెలో ప్రవేశించి అప్రయత్నముగా ఆమె కనుకొలుకులనుండి కన్నీటిబొట్టులై రాలి పోవుచుండెడిది. 'పాపము'అని అప్రయత్నముగా అనుచుండెడిది. మనోహరం వ్రాసినగీతాలు ఆమె సదా సంగీతముతో పాడుచుండెడిది. ఒకనాడు కళ మనోహరునిగీతాలలో

"తిరిగి నీల్లాడ దీకాలదేవత అపు
డనుభవించిన సౌఖ్యపుటరనిముసము"

అనిపాడుచుండగా రాజశేఖరమువచ్చి

"ఎన్ని నిదురరహస్యంపు రే లీడ్చికొంటి
నో ముకుచుకొననికనుల..."

అని వచ్చియురాని రాగములో పాడుకొనుచువచ్చెను. అతనిని చూచి కళ "శేఖరం! అబ్బ- వచ్చినావు టోయి- ఒకలు ఏమిటో అవుచున్నది సుమా".

"కళా!

ఏనొకపుష్పలావికుడనేని తదీయకచాశరీరస
మ్మానితచిత్రచిత్రసుమమాలలనెన్నియొ

నీపాదాలమీద పడవేసినమస్కరించి యుందునుసుమా."

"మనోహరం పద్యాలు చాలాబాగుగావ్రాయగలడు సుమా. రాజ్! చూడుఈపద్యం. పాపము.

వాలుజడమీది చెట్టుసంపంగిదండ
కుడియెడమలకొత్తిగిలక జడలకాంచి
అకట! ఒక్కమారైన నాఅకలుషితపు
ప్రేమ తలచి తలాడపై రేగదేల?

శేఖరం! ఒక్కమాట. ఈమనోహరానికి ఈప్రేయసి ఎవరోయి?"

"కళా! ఈవ్రాతవ్రాయువారి కిదొకపిచ్చి. ఏదో ఒకప్రేయసిని తలచుకొనుట. ఆమెను చిత్రించుట. ఆమెకై లేనిపోనిదే మదనతాపముపడుట. రాకపోయినను కన్నీరుమున్నీరైనదని పద్యాలలో ఏడ్చుట. ఈనవీనకవివరులకు మామూలు."

"ఏమోసుమీ! నాకట్టి నమ్మకముకలేదు. ఒక్కొక్క వ్రాతగాడికి రహస్యముగా ఒకప్రేయసి ఉండి తీరునని నానిశ్చితాభిప్రాయము. లేకపోతే వ్రాతకుపీలేకనబడదు."

"ఆం. అదివట్టిదిలే. వ్రాసేవ్రాతకు చేసేకార్యానికి చాలాదూరము మనకవులలో"

"అలాగున సంఘాన్ని దూషించుటతప్పు. కాని మనోహరుని ప్రేయసిఎవరోయి? నీతో చెప్పి యుండును."

"ఏమో, నాకు తెలియదు. నీతో చెప్పినాడాయేమి?"

"లేదు. కాని ఆలోచించగా"

"ఎవరని తేలినది?"

"నేనేనని"

ఈమాటవినుసరికి రాజశేఖరం నిర్విణ్ణుడై "కళా! నీఅభిప్రాయముతప్పు- అతడు నిన్నుప్రే..."

ఇంతలో మనోహరం

"వలపుతొలకరి మెరపువెన్నెల
చెలమలూరే అస్యసీమను
వేడియూవిరి విరియబారిన
జాడపాడువడెన్-"

అని పాడుకొనుచువచ్చెను. కళకు ఒకకంట ఆనందము, ఇంకొకకంట దుఃఖము రెండుచుక్కలుగ వెలువడెను. మనోహరం "కళా! నాయనగారితో ఏమిటోచాలసేపు మాట్లాడినావేఁ?" అని అడిగెను.

కళ:—ఔను నా వివాహవిషయమే మాట్లాడినాను. ఆ - మఱచినారు. శేఖరం! క్షమించాలి నా మొండి ప్రశ్నకు. నీవు నన్ను పెండ్లాడెదవా?

రాజ:—రైటు.

కళ:—మనోహరా! నీవో.

మనో:—నీవనుజ్ఞ నిచ్చునెడల నిన్ను ప్రేమించెదను.

కళ:—అవునా?

మనో:—నీ సౌందర్యము కనుల ఆకలి తీరునట్లు చూచెదను. నీపలుకులను చెవులదాహము తీరునట్లు త్రాగెదను.

కళ:—ఏమిటో, అంతా వేదాంతము.

రాజ:—మనోహరం! ఏమిటా అర్థశూన్యప్రసంగాలు. ప్రేమించిన పెండ్లాడవలెను. పెండ్లాడిన ప్రేమించవలెను.

మనో:—శేఖర్! నీవాక్యమందున్న మొదటిభాగము కొంతసత్యము. కొంతఅసత్యము. వీలనప్రేమించినకన్యను పెండ్లాడిన జీవితసౌఖ్యమెక్కువ. కాని నీవుప్రేమించినకన్య నీవశము కాకపోవచ్చును. నాబోటిక్రిమి సౌందర్యదేవతోపాసకుడగుటచే చక్కనిస్త్రీని గాఢముగా ప్రేమింపవచ్చును. అట్లుప్రేమించుటలో స్త్రీపురుషులిరువురకుగూడ తప్పులేదు. కాని నాచే ప్రేమింపబడిన ఆవ్యక్తి, ఏకారణముచేనైన నావశముకాకపోవచ్చును. పెండ్లాడలేకపోతినికదా యని ప్రేమనుచంపుకొనవా? ఈసంగతి స్త్రీలకుగూడ వర్తించునుకదా? ఆఁ. అదిగో మొంగమునగము చేయుచున్నావు. నీలోనున్న దుర్బుద్ధి ఇదియే. స్త్రీస్వాతంత్ర్యమనుసరికి శవముఖము చేసెదవు. కాని ప్రేమించినవస్తువు తనకు స్వాధీనముకానికొలది దానియందు ప్రేమ యెక్కువగును. ఇక పెండ్లాడినదానిని ప్రేమింపవలయుననికాదా? పెండ్లితో ప్రేమరాదు. ప్రేమతో పెండ్లియు రానవసరము లేదు.

రాజ:—ఏమో ఈకూతలన్నియు పుస్తకాలుచదువుటచే ఉడుకుజ్వరాలవలె పుట్టుచున్నవి.

కళ:—పోనీలెండు- ఎందుల కీఅనవసరప్రసంగాలు. మనోహరా! త్వరలో రాజశేఖరానికి నాకు వివాహము. నీవువచ్చెదవుకాదా?

మనో:—అవశ్యము. కావలసినంత కర్రపెత్తనముచేసెదను.

* * * * *

1930 సంవత్సరము ఏప్రియల్ ఆరవతేదీ కాలచక్రములో ప్రవేశించినది. ధర్మసంగ్రామములోనికి ప్రజలు దుమికినారు. ఓ- ఎక్కడచూచినను సభలే- ఎక్కడచూచిన సత్యాగ్రహసమరసన్నాహకోలాహలములే- రాజశేఖరం పూర్తిగామారిపోయినాడు- శుద్ధస్వదేశీబట్టలలో మునిగిపోయెను. కళ దేశదౌర్భాగ్యమును, వికసించిన వయస్సుకలదికనుక తెలిసికొని, స్త్రీలే దేశదౌర్భాగ్యమును తొలగచేయుటలో మొదటివారని తెలిసికొని, ఊరూరసభలు చేయుటకై తిరుగుచుండెను. ఇక మనోహరం అంతాసత్యాగ్రహమే- రాజశేఖరం బాహ్యవేషమే మారెనుకాని హృదయముమాత్రము మారలేదు. మనోహరం శేఖరునిగృహమునకు పూర్వమువలెనే వచ్చుచుపోవుచునుండువాడు- పైకిమాత్రము వారిమైత్రియందంత మార్పుకనబడుటలేదు.

ఒకనాడు ఎప్పటివలె మనోహరం రాజశేఖరుని గృహముప్రవేశింపబోవుసరికి లోన రాజశేఖరుని ఆగ్రహపూరితవాక్యములు వినబడుచుండెను. మనోహరం కొంతసేపాగి లోనికిప్రవేశించి "శేఖర్! ఇంకను కోపాగ్ని చల్లారలేదు కాబోలు. అంతకుంచించుకొన్నావు మొంగము" అన్నాడు.

474

కళ:—మీ శేఖరంగారి కోపము తీర్చే ప్రయత్నములో నీకు సాహాయ్యపడతాను, మనోహరా!

రాజ:—కళా! పో, ఆపతలకు- పరపురుషునితో అనవసర ప్రసంగము లెందుకు? అయినదిచాలదా?

మనో:—శేఖర్! ఏమిటి ఈవికృతము? అయ్యో! పూర్వపుటుదారభుంతియు మనస్సునుంచి ఊడిపోయినదాయేమి? కాపురాలుచేయుచున్న వారి మనస్సులు అనుమానాలకు ఆస్కారం ఇచ్చునని అనుకోవలసివచ్చుచున్నది.

రాజ:—మనోహరం! ఇకనీవు నాఇంటికిరాకు. నాభార్యతో కారణములేనిదే మాటాడకు.

మనో:—ఇక రానులే. కరిగిపోయెదను. గాలిక్రిందమారెదను. కాని నీచూపులనుంచి సెలవుపుచ్చుకొనుమునుపు నీకొక చిన్న ఉపదేశము చేయవలెననిఉన్నది.

రాజ:—నిన్న వేలకొలది ప్రజలలో కళ దేశాన్నిగూర్చి ఉపన్యాసము యిచ్చినదికాదా? అలాగునసే నీవుకూడ ఇచ్చెదవా?

మనో:—శేఖర్! ఎంత అజ్ఞానము నీబుఱ్ఱలో ఘనీభవించుకొనిఉన్నది? కళ నిన్న ఉపన్యాసమిచ్చుటతప్పా?

రాజ:—ముమ్మాటికి.

మనో:—కేవలము అనుమానపిశాచమునకు బానిసగాచాకరీచేయుచున్నావు నీవు. నీలోనమానుషత్వం మునలిదయి రాలిపోయినదన్నమాట. నిన్న పాపము కళ నలుగురిలో లెక్చరిచ్చినదని రాత్రి ఆమెనుకొట్టినావా? దుర్మార్గుడా! మానవవేషంలోనున్న రావణాసురునివలెనున్నావే?- శేఖర్! నీవు సంఘసంస్కరణమును గూర్చి వ్రాసేవ్యాసములేమి? ఇచ్చేలెక్చర్లేమి? నీవుఇంట్లోచేసేచేష్టలేమి? ఎక్కడైన అతుకుఉన్నదా?

కళ:—మనోహరా! వృథగా ఊపిరిఖర్చుచేసెదవెందులకు?

మనో:—శేఖర్! ఇక ఈకోపంతో మనకుసరి. కనుక ఈలాగునచూడు: నీవు శర్మగారిఇంటికి అస్తమానము వెడలెదవెందుకు?

కళ:—వెళ్లడమే కాదు. రోజు అస్తమానూ అక్కడేమకాం.

రాజ:—శర్మగారిభార్య చాల ఉదారస్వభావముకలది. ఆమె ఆదరణ అనుపమానము.

మనో:—నీవు ఆమెతో అలాగున నిర్భయముగాతిరుగుట, శర్మగారులేనిసమయము కనిపెట్టి, ఆమెను ఆమెస్నేహితురాండ్రను బండిలోవేసికొని తిరుగుట నీకుమంచిదేనా?

రాజ:—మనో[illegible]రం! ఇప్పుడు నీకుమానుషత్వము లేదు. వారు ప్రేమైకజీవినులు. సౌందర్యోపాసినులు. నిర్మలహృదయులు. నేనుకూడ అట్టివాడనే. మనస్సులుకలసినవి.

మనో:—సరే బాగుగ నేయున్నది. నీభార్యమాటయేమిచెప్పినావు? నీవు పరస్త్రీలలో నొకస్త్రీవై తిరిగిన అదినీకుమంచిదియా? నీభార్య దేశముద్ధరింపుడని తోడిసోదరుల వేడుకొనివతప్పా? నీవు పల్లెలన్నియు ఈమహిళామణులతో తిరుగుచున్నావా? ఇట్టినీవు- స్త్రీస్వాతంత్ర్యము నిర్మలహృదయముతో కోరు నీవు- ప్రేమ దైవస్వరూపమని వేదాంతం ఒలకపోసిననీవు- నీభార్యను నీస్నేహితుని ఇంటికితీసికొనివెళ్లినావా? ఆమెను నీస్నేహితులకు పరిచయముచేసినావా?

రాజ:—ఓహోహో! పాకముముదురుచున్నదే. కాని నీవుచెప్పినవన్నియు నిజమని ఒప్పుకోనక తప్పదులే.

మనో:—ఇంక కొంచెమువినుము. నీతోచదువుకొనిన వీరాస్వామిగారు చూచినావా పాపము పొటాసియముసైనైడ్ పుచ్చుకొనపోయినారు. ఎందులకో చెప్పనా? తాను మఱొకరినుంచి బలా[illegible]రముగా

475

లాగదలచిన స్త్రీ ఇంకొకని చూపులకు కన్నులతో జవాబుత్తరము వ్రాసినదని. ఇది అంతయు వారి ఊహా నిర్మితము. ఇదంతయు నీవెఱుగవాయేమి? ఈలాగునున్నది మీ ప్రేమ. చిన్నతనమునుంచియు నీదికొంత మొండిపాకమే. కాని కళమాత్రము పాపము నిన్ను నిష్కల్మషముగా ప్రేమించుచున్నది. ఎంతో సౌఖ్య సముద్రములో నుండవలసిననీవు కానివారితో తిరిగి ఆదర్శప్రాయుడనైతి వనుకొనుచుంటివేమో- హాస్యాస్పదుడవైతివి.

రాజ: —బ్రహ్మచారివి. కబుర్లెన్నియైనను చెప్పగలవు.

మనో:—ఆజన్మబ్రహ్మచారిణీలు- మగలనుపవాసములుంచు మగవాలులనే స్తుతుకంటె నాఉపన్యాసము కళగానేయుండునులే. వెన్నవంటికళను కొట్టుటకు నీచేతులెట్లుపోగెను? ఇంకొకరిభార్యలవైపు మనము కన్నులకు అనిమిషత్వము తెగిలించిచూచినతప్పులేదు. అది సౌందర్యోపాసన. కాని మనభార్యమాత్రమింకొకనివైపుచూచిన ఓ- మనహృదయములో తుపాను- కాలిక్రింద అగ్నిపర్వతము- కన్నులలో విషప్రవాహము- చేతిలో ఆత్మహత్యయో లేక స్త్రీహత్యయో- ఈవిధముగానున్నది మనసాసంయిటీ.

రాజ:—మనోహరం! పశ్చాత్తాపమువచ్చినది. నన్నేమిచేయుమనెదవు?

మనో:—కళకు దొమ్మరివేషము వేయించి గడమీద సర్కస్ చేయించమని నేననుటలేదు. ఆమెకు స్వాతంత్ర్యమిమ్ము. నీవు ఉపన్యాసాలలో స్త్రీస్వాతంత్ర్యమునకిచ్చిన ఖరీదులో లక్షవవంతు ఆమెకిమ్ము. నీవురాట్నముపడుకుము. బట్టలు నేయింపుము. వానినన్నిటిని కళ అమ్మకొనివచ్చుచుండును. ఊరూరతిరిగి దేశసౌభాగ్యమునకు, దేశీయస్వారాజ్యమునకు, దేశదాస్యవిమోచనమునకు స్త్రీయే, స్త్రీయే మూలమని చాటుము. భావికాలములో భార్యలుకలపురుషులు దేశమునకు చేయుమేలే మేలు......కాని శేఖర్! నీకథ అంతయు వ్రాయవలెనని ఉన్నది.

రాజ:— పేరేమిపెట్టెదవు?

మనో:— పేరేమిపెట్టినా? అది ఆలోచన.

దేవదాసి

కావ్యవిశారద అనుముల వేంకటశేషకవిగారు

దేవసేవార్థమైన జాతికినిఁజేర్చి
భారతీయులు మమ్ము పూర్వమునుండి
"దేవదాసీ" లటంచును పావనప్ర
భావదంబైన పేరుతోఁబలుకుచుండ
నూరుకడ్డీలకంటె మహోన్నతముగఁ
బ్రజ్వలించుచు దేవతారామములను
నాట్యములొనర్చుచుంటి మానాటనుండి
పూజనీయంబుగనె ప్రొద్దుపోవుచుండె.
తెలియనైతిని మాజాతితీరు, వారి
కట్టుబాటులు జీవిక కడుసుఖాల
వాలమనుకొంటి; నీ దేవతాలయముల
నరులుదేవునిసేవింప, నాకు వారి
పాదధూళిఁగ్రహించెడి పాటుగదిరె.
చమురు, వత్తియు-జ్యోతియైజ్వాలలెగయు
చందమున నామనంబు ప్రజ్వలితమయ్యె
నౌర! దుష్టకులాచారకారణమున
నిలువునదహింపఁబడితినో నేనుగూడ.
వింటిరేనాదుపాట మీవీనులార?
కంటిరేనాట్యకలన మీకన్నులార?
కలవుదీరెనె?—తీరిక కల్గనేని—
భారముగఁ దోపలేదె నాబ్రదుకుమీకు?
వాలుజూపుల కోపులవైభవంబె
నలయు; నాయాటలేల కావలయుమీకు?
భావమెఱిఁగినచో నేను దేవదాసి
నగుటమృష—మానవునిదాసినగుట నిజము.